క్లుప్తంగా

మహిళ ఆత్మహత్యాయత్నం


మహిళను ఒడ్డుకు తీసుకువస్తున్న దృశ్యం

భీమవరం: అనారోగ్యం కారణంగా ఆత్మహత్యాయత్నం చేసిన మహిళలను భీమవరం టుటౌన్ పోలీసులు తక్షణం స్పందించి రక్షించారు. దీనికి సంబంధించిన వివరాల ప్రకారం ఉండి మండలం చెరుకువాడ కాపులపేటకు చెందిన ఎం.శివలక్ష్మి కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతుంది. దీంతో జీవితంపై విరక్తిచెంది శుక్రవారం భీమవరం టూటౌన్ పోలీసుస్టేషన్‌కు దగ్గరలోని టాక్సీస్టాండ్ వద్ద యనమదుర్రు డ్రెయిన్‌లోని దూకింది. సమాచారం తెలిసిన పోలీసులు వెంటనే స్పందించి కాలిబాట వంతెన వద్ద తాళ్ల సహాయంతో ఆమెను ఒడ్డుకు చేర్చికుటుంబసభ్యులకు అప్పగించారు. మహిళను రక్షించిన హెచ్‌సీ రాజు, కానిస్టేబుల్ ఎస్.శ్రీనివాసులును పలువురు అభినందించారు.

విజయదశమి శుభాకాంక్షలు


పీవీఎల్ నర్సింహరాజు

ఆకివీడు: దుష్ట శక్తులను పారద్రోలి ప్రజలకు సుఖ సంతోషాలు కలుగజేయాలని వైఎస్సార్‌సీపీ ఉండి నియోజకవర్గ కన్వీనర్ పీవీఎల్ నర్సింహరాజు దుర్గమ్మను వేడుకున్నారు. శుక్రవారం ప్రజలకు ఆయన విజయ దశమి శుభాకాంక్షలు తెలిపారు.

అధికారం అండతో అక్రమ భవన నిర్మాణం

- భీమవరంలో ఎన్‌హెచ్ రోడ్డు పక్కనే నిర్మాణం సాగిపోతున్నా పట్టించుకోని అధికారులు
- భవన యజమాని టీడీపీ నాయకుడు కావడంతో అధికారుల్లో వణుకు
- మూడువైపులా ఎన్‌హెచ్, మునిసిపల్ రోడ్లు


భీమవరం పట్టణంలోని బాంబే స్వీట్ సెంటర్‌లో అక్రమంగా నిర్మిస్తున్న భవనం

భీమవరం: అధికారం అండగా ఉంటే ఎలాంటి అనుమతులు లేకున్నా భారీ భవంతిని నిర్మించుకోవచ్చని మీకు తెలుసా? భీమవరంలో ఎలాంటి అనుమతులు లేకుండా బహుళలంతస్తుల భవనం నిర్మాణం శరవేగంగా సాగిపోతుంది. సుమారు ఏడేళ్లక్రితం సక్రమైన టౌన్‌ప్లానింగ్ అనుమతులు లేవని నిలిపివేసిన భవనానికి ఇప్పుడు అనుమతులు ఎలా వచ్చాయో? తెలియదు గానీ నిర్మాణం మాత్రం సాగిపోతుంది. పట్టణం 37వ వార్డు పాత బస్టాండ్‌కు దగ్గర ఉండి రోడ్డులోని బొంబేస్వీట్ సెంటర్‌లో ఈ భవన నిర్మాణం వేగంగా సాగుతుంది. నిత్యం జిల్లా కలెక్టర్, ఇతర ఉన్నతాధికారులు పర్యటించే మెయిన్ రోడ్డు పక్కనే అక్రమ నిర్మాణం సాగిపోతున్నా మునిసిపల్ అధికారులు పట్టించుకోకపోవడం వెనుక బలమైన రాజకీయ ఒత్తిడే కారణమనే గుసగుసలు వినిపిస్తున్నాయి.

టీడీపీ నాయకుడి భవనమనేనా..?

పట్టణానికి చెందిన టీడీపీ నాయకుడు పట్టణంలోని బాంబే స్వీట్ సెంటర్‌లో ఏడేళ్ల కిందట బహుళఅంతస్తుల భవనం నిర్మాణం చేపట్టారు. అప్పట్లో రెండు భవనాల నిర్మాణం అంటు టౌన్‌ప్లానింగ్ అనుమతులు పొంది ఒకే భవనం నిర్మాణం చేపట్టడంతో అప్పటి అధికారులు భవన నిర్మాణాన్ని అడ్డుకున్నారు. వ్యాపార కూడలిగా ఉన్న ఆ ప్రాంతంలో మూడు వైపులా ఎన్‌హెచ్ రోడ్డు, మునిసిపల్ రోడ్లు ఉండడంతో సెట్‌బ్యాక్స్ తప్పనిసరిగా ఉండాలని అధికారులు భవన యజమానికి చెప్పారు. అంతే గాకుండా రెండు భవనాల నిర్మాణానికి అనుమతులు పొంది ఒకే భవనం నిర్మించడం కుదరదని తేల్చి చెప్పారు. దాంతో పునాదుల్లోనే నిర్మాణం నిలిచిపోయింది. తరువాత అధికారంలోనికి వచ్చిన వైఎస్సార్‌సీపీ నాయకులను మచ్చిక చేసుకుని భవనాన్ని నిర్మించాలని చేసిన ప్రయత్నాలు విఫలమయ్యాయి. అయితే రాష్ట్రంలో టీడీపీ, జనసేన, బిజేపీ కూటమి ప్రభుత్వం అధికారంలోనికి రావడం భీమవరం ఎమ్మెల్యేగా జనసేన అభ్యర్థి పులపర్తి రామాంజనేయులు (అంజిబాబు) విజయం సాధించడంతో అక్రమ కట్టడానికి రెక్కలొచ్చాయి. గతంలో అంజిబాబు ఎమ్మెల్యేగా పనిచేసిన రోజుల్లో ఆయనకు అత్యంత సన్నిహితుడిగా పేరొందిన టీడీపీ నాయకుడు భవనం యజమాని కావడంతో ఎలాంటి అనుమతులు లేకుండానే నిర్మాణం చేపట్టినట్లు తెలిసింది. వాస్తవంగా టౌన్ ప్లానింగ్ అనుమతులు మూడేళ్ల తరువాత నిర్వీర్యమవుతాయి. దీంతో టీడీపీ నాయకుడు ప్లాన్‌ను కేవలం రివైజ్ మాత్రమే చేయించుకుని పనులు మొదలు పెట్టడం విశేషం. ఇప్పుడు నిర్మిస్తున్న పెద్ద భవనానికి సెట్‌బాక్స్ తప్పనిసరి. అయితే రెండు భవనాల పేరుతో అనుమతులు పొందితే సెట్‌బాక్స్ అవసరం లేదనే నెపంతో రెండు భవనాల ప్లాన్‌తో నిర్మాణం అంటూ ఒకే భవనాన్ని నిర్మిస్తున్నారు.

మొద్దునిద్రలో మునిసిపల్ అధికారులు....

ప్రధాన రహదారి పక్కన నిబంధనలకు విరుద్ధంగా గత 15 రోజులుగా శరవేగంగా భవన నిర్మాణం సాగిపోతున్నా మునిసిపల్ అధికారులు అటువైపు కన్నెత్తి చూడకపోవడం విశేషం. కిందిస్థాయి సిబ్బంది అధికారుల దృష్టికి తెచ్చినా ఎమ్మెల్యే మనిషనని బెదిరిస్తున్నట్లు చెబుతున్నారు. దీంతో గతంలో నిలిచిపోయిన భవన నిర్మాణాలన్ని ఎటువంటి అనుమతులు లేకుండా యథేచ్ఛగా నిర్మించుకోవచ్చుననే సంకేతాలు ప్రజల్లోకి వెళ్తాయని కూటమి నాయకులు, కార్యకర్తలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

'మానవత' ఆర్థిక సాయం


వేల్పూరులో బాధితుడికి ఆర్థిక సాయం అందజేస్తున్న మానవత సభ్యులు

తణుకు టౌన్: మండలంలోని వేల్పూరు గ్రామంలో ఇటీవల జరిగిన ట్రాక్టర్ ప్రమాద బాధితుడికి మానవత సంస్థ, ఇతర దాతలు కలి సి రూ. 30వేలు ఆర్థిక సహాయం అందజేసినట్లు తణుకు మాన వత సంస్థ అధ్యక్షురాలు కఠారి శారదాదేవి తెలిపారు. శుక్రవారం సాయంత్రం వేల్పూరులోని బాధితుడు తమరాడ బానుప్రకాష్ నివాసంలో అతనిని పరామర్శించి వైద్య ఖర్చుల నిమిత్తం దాతలు మన్యం ఇందిరాదేవి, హైదరాబాద్‌కు చెందిన వెలిచేటి రవిప్రకాష్, శాఖమూడి శివ గంగాధర్ శరత్‌కుమార్ అందజేసిన రూ. 15 వేలతో పాటు మానవత సంస్థ అందజేసిన రూ.15 వేలు మొత్తం రూ. 30 వేల చెక్కును బాదితునికి అందజేసినట్లు తెలిపారు.



ప్రత్యామ్నాయం కల్పించాలి

ఆకివీడు: స్థానిక అయిభీమవరం రోడ్డులోని ఆక్రమణదారులకు ప్రత్యామ్నయం కల్పించిన తరువాతే ఇళ్లు తొలగించాలని సీపీఎం నాయకులు, బాధితులు శుక్రవారం ఎమ్మెల్యే కె.రఘురామకృష్ణరాజుకు విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో అంబటి ఏసు, బర్రె దుర్గారావు, తిరుమల పెంటయ్య, అప్పలనాయుడు, కె.సుజాత, తవిటినాయుడు, పెంకి అప్పారావు, తదితరులు పాల్గొన్నారు.

సబ్సిడీపై కూరగాయలు పంపిణీ చేయాలి


సమావేశంలో మాట్లాడుతున్న సీపీఎం నాయకుడు శేషపు ఆశ్రియ్య

పాలకోడేరు: మండల కేంద్రంలో సబ్సిడీ ధరకే కూరగాయలు అందించాలని సీపీఎం మండల కార్యదర్శి శేషపు ఆశ్రియ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం వేంద్రలో సీపీఎం శాఖ మహాసభ ఆ పార్టీ నాయకులు వైఎస్ఎన్ మూర్తి అధ్యక్షతన నిర్వహించారు. తొలుత సీనియర్ నేత తాడి రామారావు జెండా ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా సీపీఎం మండల కార్యదర్శి శేషపు ఆశ్రియ్య మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంభిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలపై ప్రజలు ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలో టీడీపీ కూటమి విశాఖ ఉక్కును పరిరక్షించాలన్నారు. పాలకోడేరు మండల కేంద్రంలో సబ్సిడీ ధరకే కూరగాయలు అందించేలా అధికారులు కృషి చేయాలన్నారు. ఇసుక లేక భవన నిర్మాణ కార్మికులు రోడ్డున పడ్డారని తక్షణం ఇసుకను అందుబాటులోకి తేవాలని డిమాండ్ చేశారు. అనంతరం వేంద్ర గ్రామ సీపీఎం శాఖ నూతన కార్యదర్శిగా తాడి రామారావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. కార్యక్రమంలో సీపీఎం నాయకులు కడలి అప్పారావు, తదితరులు పాల్గొన్నారు.

ఆకట్టుకున్న అమ్మవార్ల అలంకరణలు


పాలకోడేరు: జ్యోతులతో ఊరేగింపు నిర్వహిస్తున్న భవానీమాలధారులు


భీమవరం(ప్రకాశం చౌక్): మహిషాసుర మర్దనిగా నాచువారి సెంటర్ కనకదుర్గమ్మ


కాళ్ల: శ్రీఐశ్వర్యలక్ష్మిగా అమ్మవారు


భీమవరం(ప్రకాశం చౌక్):108 కలశాలతో గ్రామోత్సవం నిర్వహిస్తున్న దృశ్యం


ఉండి: అమ్మవారికి పూజలు చేస్తున్న మహిళా భక్తులు

భీమవరం(ప్రకాశం చౌక్): శ్రీమావుళ్లమ్మ వారి దేవస్థానంలో దేవి శరన్నవరాత్రులలో 9 రోజు శుక్రవారం అమ్మవారు శ్రీ మహిషాసురమర్దని రూపంలో భక్తులకు దర్శనమిచ్చారు. అమ్మవారికి ఆలయ ప్రధాన అర్చకులు మద్దిరాల మల్లికార్జున శర్మ ఉదయం దసరా ప్రత్యేక పూజ, లక్ష కుంకమార్చన, చండీహోమం నిర్వహించారు. అమ్మవారికి ఈలంపూడి గ్రామానికి చెందిన ఎం.శ్రీనివాసరాజు అన్నపూర్ణమ్మ దంపతులు పలు రకాల పిండి వంటలు, పూలు,పండ్లుతో సారె సమర్పించారు. అలాగే మార్టేరు కె.శ్రీనివాసరెడ్డి దేవి దంపతులు అమ్మవారికి 248 గ్రాముల వెండి కానుక సమర్పించారు. కార్యక్రమంలో ఆలయ సహాయ కమిషనర్, ఈఓ మహలక్ష్మీ నగేష్, ఆలయ అర్చకులు, అధికారులు పాల్గొన్నారు. అలాగే నాచువారి సెంటర్‌లో శ్రీకనదుర్గ అమ్మవారిని శుక్రవారం శ్రీమహిషాసురమర్దనిగా అలంకరించి ప్రత్యేక పూజలు చుఏశారు. శ్రీ భీమేశ్వర స్వామి వారి ఆలయంలో కొలువైన శ్రీమహిషాసుమర్దనీ అమ్మవారికి దసరా తొమ్మిదో రోజు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే మెంటేవారి తోటలో శ్రీబాలత్రిపుర సుందరిదేవి దేవస్థానం అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో 108 కలశాలతో 108 మంది ముత్తయిదువులతో గ్రామోత్సవం నిర్వహించారు. కూనపరెడ్డి హృషీకేశ్, పూర్ణకళ దంపతులు, ఆలయ అర్చకులు కొమ్ము శ్రీనివాస్ పాల్గొన్నారు.

సామూహిక కుంకుమ పూజలు

వీరవాసరం: శ్రీదేవి శరన్నవరాత్రి మహోత్సవాలు వీరవాసరం మండలంలో శుక్రవారం వైభవంగా నిర్వహించారు. స్థానిక శ్రీ కనకదుర్గ అమ్మవారి ఆలయం, తోలేరులోని శ్రీ ప్రసన్న కనక దుర్గాదేవి ఆలయం రాయకుదురు, మడుగు పోలవరం, నవుదూరు, అండలూరు, తోకలపూడి, మత్స్యపురి, నందమూరి గరువు, చింతల కోటి గరువు, పెరికిపాలెం, దూసనపూడి మత్స్యపురి పాలెం తదితర గ్రామాల్లో శ్రీ అమ్మవార్ల నవరాత్రి మహోత్సవాలు వేడుకగా నిర్వహిస్తున్నారు.

వేడుకగా దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు

ఉండి: దసరా పర్వదినం పురష్కరించుకొని ఉండిలో శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. తొమ్మిదో రోజు కనకదుర్గమ్మ భక్తులకు మహిషాసుర మర్దనిగా దర్శనమిచ్చారు. దీంతో ఆలయాలకు, మండపాలకు భక్తులు పెద్ద సంఖ్యలో తరలి వచ్చి పూజా కార్యక్రమాలను నిర్వహించారు.

వైభవంగా అఖండ జ్యోతుల దినోత్సవం

పాలకోడేరు: దసరా మహోత్సవ వేడుకల్లో భాగంగా మండలంలోని గొల్లలకోడేరులో గురువారం బ్రహ్మశ్రీ చేబ్రోలు రాఘవేంద్రశర్మ ఆధ్వర్యంలో నియమ నిష్టలు, భక్తి శ్రద్ధలతో లోక కల్యాణార్థం అఖండ జ్యోతితో గ్రామోత్సవం నిర్వహించారు. అనంతరం శ్రీ వేణుగోపాల స్వామి శ్రీ సోమేశ్వరస్వామి వార్ల ఆలయ ప్రాంగణంలో సుమారు 100 మంది భవానీ దీక్షాపరులు, భక్తులు నిప్పుల గుండం ప్రవేశం చేశారు.

ఐశ్వర్య లక్ష్మి అలంకరణలో

కాళ్ల: కాళ్లకూరులో వేంచేసియున్న స్వయంభు శ్రీ వేంకటేశ్వరస్వామి దేవస్థానంలో శుక్రవారం శ్రీలక్ష్మీ శరన్నవ రాత్రి మహోత్సవాల్లో శ్రీ ఐశ్వర్య అమ్మవారి అలంకరణలో భక్తులకు దర్శనం ఇచారు. అమ్మవారికి ఉదయం శ్రీ చక్ర అభిషేకం భక్తులచే నిర్వహించారు. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ఈఓ ఎం.అరుణ్ కుమార్, సిబ్బంది తగు ఏర్పాట్లు చేశారు.

అఖండ అన్నసమారాధన

దేవీ నవరాత్రుల సందర్భంగా కోపల్లెలో కనకదుర్గమ్మ, పరాలమ్మ గుడి దగ్గర శుక్రవారం అఖండ అన్న సమారాధన నిర్వహించారు.

జయ హే మహిషాసుర మర్దని

ఆకివీడు: దేవీ శరన్నవరాతిర ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం అమ్మవారు మహిషాసుర మర్థినిగా భక్తులకు దర్శనమిచ్చారు. ఆశ్వయుజ శుద్ధ నవమి రోజున అమ్మ వారు మహిషాసుర మర్దనిగా అవతరించి, దుష్ట శిక్షణ చేసి, మంచికి స్థానం కల్పించే విధంగా అమ్మవారిని కొలుస్తారు. స్థానిక సంతపేటలో కనకదుర్గమ్మకు, తీగలదొడ్డిలో పెద్దింట్లమ్మకు జలాభిషేకాలు చేశారు. భక్తులు బోనాలతో ఊరేగింపు నిర్వహించారు.







చంద్రబాబు మాటల గారడీ తప్ప అభివృద్ధి శూన్యం


భీమవరంలో మాట్లాడుతున్న కేవీఆర్ నాయుడు

భీమవరం: రాష్ట్రంలో టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి ప్రభుత్వం ఏర్పడి వందరోజులు గడిచినా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడి మాటల గారడీ తప్ప రాష్ట్ర పురోగాభివృద్ధి శూన్యమని ఏఐసీసీ సభ్యుడు, నరసాపురం పార్లమెంట్ ఇన్‌చార్జి కేబీఆర్ నాయుడు ధ్వజమెత్తారు. జిల్లా పర్యటనలో భాగంగా శుక్రవారం భీమవరం పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. కేంద్రప్రభుత్వం, టీడీపీపై ఆధారపడి ఉందని ఇలాంటి తరుణంలో రాష్ట్రానికి ప్రత్యేక హోదా తీసుకురావడం, స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణనను అడ్డుకోవాలన్నారు. విశాఖ స్టీల్ ప్లాంట్ రక్షణకు కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందన్నారు. విశాఖ ఉక్కులో అన్యాయం జరిగితే రోడెక్కి ఉద్యమిస్తామన్నారు. ముందుగా పార్టీ కార్యాలయంలోని మహాత్మా గాంధీ, రాజీవ్‌గాంధీ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో భీమవరం, ఉండి నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లు అంకెం సీతారామ్, వెంకట గోపాలకృష్ణంరాజు, జంపాల సుబ్రహ్మణ్యం రాజు, కడలి రామారావు తదితరులు పాల్గొన్నారు.

స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమాలను నిరంతరం చేయాలి

భీమవరం (ప్రకాశంచౌక్): ప్రభుత్వ శాఖలన్నీ స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమాలను నిరంతరం చేయాలని భీమవరం హెడ్ పోస్టల్ కార్యాలయ ఇన్‌చార్జ్ పి.సంధ్యారాణి అన్నారు. శ్రీవిజ్ఞానవేదిక తపాలా శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న తపాలా శాఖ వారోత్సవాలలో భాగంగా పరిసరాల పరిశుభ్రత పై అవగాహన, పారిశుద్ధ్య కార్యక్రమాన్ని నిర్వహించారు. సంధ్యారాణి మాట్లాడుతూ తపాలా వారోత్సవాల్లో స్వచ్ఛంద సంస్థలు భాగస్వాములు కావడం అభినందనీయమని అన్నారు. బార్ అసోసియేషన్ అధ్యక్షుడు యేలేటి న్యూటన్ మాట్లాడుతూ మన పరిశుభ్రతే మనకు ఆరోగ్యామని, పరిసరాల పరిశుభ్రత పర్యావరణ పరిరక్షణకు మూల ధారమని, పోస్టల్ శాఖ ఇటువంటి పరిశుభ్రత కార్యక్రమాలను నిర్వహించడం గొప్ప విశేషమని అన్నారు. నిర్వాహకులు చెరుకువాడ రంగసాయి మాట్లాడుతూ ప్రధాని మోది ప్రవేశపెట్టిన స్వచ్ఛతా హీ సేవ నిరంతరం ప్రక్రియ అని, ప్రతి ఒక్కరూ చిత్తశుద్ధిగా చేయాలని, పరిశుభ్రత విషయంలో బాధ్యత వహించాలని అన్నారు. ఈనెల 14న స్టాంప్ ల నాణేల ప్రదర్శన, 15న విద్యార్థులకు పోటీలు, 16న ముగింపు వేడుకలను నిర్వహిస్తామని తెలిపారు. అనంతరం పోస్టల్ శాఖ కార్యాలయ ప్రాంగణంలోను పరిసరాలను పరిశుభ్రం చేశారు. కార్యక్రమంలో పీఆర్ఓ సత్యనారాయణ, ఎస్పీసీఓ లెనిన్ బాబు, కేశవరపు దుర్గారావు, బండి సత్యనారాయణ, కందుల భాస్కరరావు, పోస్ట్‌మ్యాన్లు జి.రవికుమార్, డి.నరేంద్ర దేవ్, డి.రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.



ప్రకటన

నా క్లయింట్ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, భీమవరం బ్రాంచి వారు నాతెల్పిన సంజాయిషీ ప్రకారం మా క్లయింట్ శ్రీమతి ...

పి.డి.యస్.వి.బాలాజీ, బి.కాం.,బి.ఎల్.
అడ్వకేటు,పాలకొల్లు,సెల్ : 9490433782

ప్రకటన

పి.డి.యస్.వి.బాలాజీ, బి.కాం.,బి.ఎల్.
అడ్వకేటు,పాలకొల్లు,సెల్ : 9490433782

ప్రకటన

పి.డి.యస్.వి.బాలాజీ, బి.కాం.,బి.ఎల్.
అడ్వకేటు,పాలకొల్లు,సెల్ : 9490433782

కెనరా బ్యాంక్ Canara Bank

చాటపర్రు బ్రాంచ్ (1330)
మెయిన్ రోడ్డు, చాటపర్రు, ఏలూరు మండలం, ప॥గో॥ జిల్లా-534004. ☎8331015651

స్థిరాస్తులు అమ్మకానికి వేలం అమ్మకం ప్రకటన

ఇ-వేలం తేది & సమయం: 13-11-2024, ఉ॥ 10.30 గం.ల నుండి 11.30 ని॥ల వరకు

రిజర్వు ధరలో 10% ధరావత్తు సొమ్మును ఆర్.టి.జి.ఎస్/నెఫ్ట్/ఫండ్ ట్రాన్స్‌ఫర్ ద్వారా కెనరా బ్యాంక్, చాటప్రరు బ్రాంచ్ ఖాతా నెం. 209272434, ఐ.ఎఫ్.ఎస్.సి కోడ్: CNRB0001330కు తేది: 11-11-2024, సా॥ 5.00 గం.ల లోపుగా చెల్లించవలెను.

1	రిజర్వు ధర: రూ.16,98,000/- ; ధరావత్తు సొమ్ము: రూ.1,70,000/-
2	రిజర్వు ధర: రూ.13,75,000/- ; ధరావత్తు సొమ్ము: రూ.1,37,500/-
3	రిజర్వు ధర: రూ.27,50,000/- ; ధరావత్తు సొమ్ము: రూ.2,75,000/-
4	రిజర్వు ధర: రూ.15,68,000/- ; ధరావత్తు సొమ్ము: రూ.1,56,800/-

www.canarabank.com ... support.ebkray@psballiance.com

తేది: 11-10-2024, ప్రదేశం: చాటపర్రు | సం/- అధీకృత అధికారి, కెనరా బ్యాంక్